రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

**ఆమనగల్లు, మార్చి 29, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణం కూరగాయల మార్కెట్‌లోని హనుమాన్ దేవాయంలో శనివారం బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకుడు, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారికి తెలంగాణరాష్ట్ర అధ్యక్ష పదవి వరించేలా వరాన్ని ప్రసాదించాలని కోరారు. 40ఏళ్ళుగా పార్టీ సిద్ధాంతాలకు లోబడి రాష్ట్రస్థాయిలో అనేక పదవులను సమర్థవంతంగా నిర్వర్తించి ఆచారి ఖ్యాతి సాధించాడని వారు వివరించారు. ఈమేరకు ఆచారి పనితీరును పరిశీలించి అధిష్ఠానం రాష్ట్ర పగ్గాలు అప్పజెప్పేలా వరం ఇవ్వాలని కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో చెక్కాల లక్ష్మణ్, కృష్ణయాదవ్, కృష్ణనాయక్, మేడిశెట్టి శ్రీధర్, రవిరాథోడ్, పద్మప్రశాంత్, జెజ్జాయిల ఆనంద్‌కుమార్, నాగిళ్ళ సందీప్, విష్ణుచారి, వడ్డెరాజు, బైకని అశోక్, చెక్కాల సాయికుమార్, ఎర్రవోలు మహేశ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా కాలేజ్ డే

**అత్తాపూర్, మార్చి 29, ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయకళాశాల కాలేజ్‌డే శనివారం ఘనంగానిర్వహించారు. విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన కాలేజ్‌డేకు బిగ్‌బాస్ ఫేం కల్ల అవినాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థివ్యవహారాల డీన్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీరాణి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ ఈశ్వరి, అసోసియేట్ డీన్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ గోవర్ధన్, పూర్వ అసోసియేట్ డీన్ డాక్టర్ నరేంద్రరెడ్డి కళాశాల ఓఎస్‌ఏ డాక్టర్ ప్రశాంత్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా అవినాష్ మాట్లాడుతూ పట్టుదల, కష్టపడేతత్వం ఉంటే జీవితంలో మనం అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. పలువురిని అనుకరిస్తూ మిమిక్రీచేసి విద్యార్థులను అలరించారు. తాను నటనలో రాణించడానికి పడిన కష్టాలను ఈసందర్భంగా పంచుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు పలు విభాగాలలో నిర్వహించిన పోటీలలోని విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఉగాదికానుకగా సన్నబియ్యం పంపిణీ ప్రారంభం
### -మండల తహసీల్దార్ పద్మావతి

**బొంరాస్‌పేట్, మార్చి 29, ప్రభాతవార్త:** ఉగాదికా నుకగా రాష్ట్రప్రభుత్వం పేద లకు రేషన్‌దుకాణాలద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీపథకాన్ని ప్రారంభి స్తున్నదని మండలతహసీల్దార్ పద్మావతితెలిపారు. శనివారంమండల తహసీ ల్దార్ కార్యాలయంలో ఆమె విలేకర్లతోమాట్లాడుతూ పథకంలోభాగంగా ప్రతిలబ్ధి దారుడికి 6కిలోలసన్నబియ్యం ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.




## కొడంగల్ శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో సిఎం రేవంత్‌రెడ్డి
### -శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం
### -తెలంగాణా ప్రజలకు సిఎం ఉగాది శుభాకాంక్షలు

**కొడంగల్, మార్చి 29, ప్రభాతవార్త:** పేదలపెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న వికారాబాద్‌జిల్లా కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంక టేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలంగాణరాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కలియుగ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకు న్నారు. శనివారం ఆలయానికి చేరుకున్న సిఎంకు ఆలయ వేదపండితులు పూర్ణకుంభంతో బాజాభజంత్రీలతో స్వాగతంపలికారు. ఈసందర్భంగా స్వామివారికి సిఎం శేషవస్త్రాలు సమర్పించారు. అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి వేదపండితుల ఆశీర్వచనము స్వీక రించారు. ఆలయ అర్చకులు తిరుమలతిరుపతిస్వామివారి శేషవస్త్రాలు ముఖ్య మంత్రికిబహుకరించారు. బ్రహ్మోత్స వాల్లో నాలుగోరోజుయాగశాలలో ఉత్స వ మూర్తులనుదర్శించుకున్నారు. బ్రాహ్మణులచే ఆశీర్వాదంపొందారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఉగాదిపండుగ శుభా కాంక్షలు తెలిపారు. రేపటినుంచి శ్రీవిశ్వావసునామ తెలుగు సంవత్స రం ప్రారంభంకానుంది. నూతనసంవత్స రంలో రాష్ట్రప్రజలకు శుభంకలగాలని, ధర్మబద్ధమైన కోరికలునెరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్తసంవ త్స రంలో కాలంకలిసిరావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడిపంటలతో రైతులకుటుంబాల్లో ఆనందంవెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. ఉగాదిపండుగరోజు రాష్ట్రంలో రేషన్‌కార్డు ఉన్న ప్రతికుటుంబానికి ఉచితంగా సన్నబియ్యం పంపిణీపథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ ఏడాదిలో తెలంగాణరాష్ట్రం అన్నిరంగాల్లో మెరుగైన అభివృద్ధిసాధించి సంక్షేమపథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మనసంస్కృతీ సంప్రదాయాలు చాటిచెప్పేలా ప్రతి ఒక్కరు ఉగాదిపండుగను సంతోషంగా జరుపుకోవాలని సిఎం పిలుపునిచ్చారు. అంతకుముందు కొడంగల్‌కు చేరు కున్న సిఎం రేవంత్‌రెడ్డికి వికారాబాద్‌జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, నారాయణపేట్ కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ నారాయణరెడ్డి పూలమొక్కను అందజేసి సిఎం కు స్వాగతంపలికారు.


కొడంగల్ శ్రీవారిని దర్శించుకుంటున్న సిఎం

**కొడంగల్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి...**

వికారాబాద్‌జిల్లా కొడంగల్‌లో ఇఫ్తార్‌కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. రంజాన్‌పండుగను పురస్కరించుకొని కొడంగల్‌పట్టణంలోని రాఘవేంద్ర గార్డెన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందులో సిఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడుతూ కొడంగల్ ప్రజలు నాకు తెలంగాణరాష్ట్రాన్ని పరిపాలించే శక్తినిచ్చారు. కొందరికి వాళ్ళ కుర్చీ పోయిందని దుఃఖం ఉండొచ్చు. వాళ్ళను పట్టించుకోవద్దు. నేనేం చేస్తానో, ఏంచేయనో మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదు. వక్ఫ్‌బిల్లు అంశాన్ని అక్బరుద్దీన్‌కంటే మొదటగా లేవనెత్తింది నేనే అన్నారు. ఆనాటినుంచి ఇప్పటి వరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్‌పార్టీ అన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్‌ఎంపి మల్లు రవి, పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు రాంమోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, తెలంగాణరాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొ రేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డిలతోపాటు పిసిసి సభ్యులు ఎండి.యూసుఫ్, వార్ల విజయ్‌కుమార్, రాజేష్‌రెడ్డి, వికారాబాద్, నారాయణపేట్ జిల్లాల కలెక్టర్‌లు, మల్టిజోన్ ఐజి సత్యనారాయణ, ఎస్పీ నారాయణరెడ్డిలతోపాటు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాగా జిపి ల్యాండ్ కబ్జా..!
### -పంచాయతీ సిబ్బంది చేత రాళ్ల తొలగింపు

**నందిగామ, మార్చి 29, ప్రభాతవార్త:** నందిగామ మండలంలో భూకబ్జాదారుల ఆగడాలకు హద్దే లేకుండాపోయింది. ఏకంగా గ్రామపంచాయతీకి కేటాయించిన 10శాతం ప్రభుత్వభూమినిసైతం వదలలేదు. నందిగామమండలం సిడితండా గ్రామపంచాయతీపరిధిలో సర్వేనెంబర్ 148,149, 150 భూమిలో 2006లో 16ఎకరాల్లో పిసిఆర్‌యాజమాన్యం వెంచర్‌చేసి ప్లాట్లు విక్రయించారు. ఇటీవలే కొందరునాయకులు అక్రమార్కుల్లామారి 10శాతంభూమి పై కన్నుపడింది. గుట్టుచప్పుడుకాకుండా జిపిల్యాండ్‌ను చదునుచేసి ప్లాట్లుగా విభజించి రాళ్లపాతి రంగులువేసి అమ్మకానికి పెట్టారు. సమాచారం తెలిసిన పంచాయతీకార్యదర్శి రవీందర్‌నాయక్ పంచాయతీసిబ్బందిచేత రాళ్ల తొలగించారు.










## ఎంపిని, జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసిన బాధితులు, బిజెపి నాయకులు


అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసిన వక్ఫ్‌బాధితులు, బిజెపినేతలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 29, ప్రభాతవార్త:** బోడుప్పల్ అంజయ్య ఎన్‌క్లేవ్ కాలనీవాసులు వక్ఫ్‌బోర్డుభూములుగా పేర్కొంటూ తమని ఇబ్బంది లకు గురిచేస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను, ఆతరువాత మేడ్చల్‌జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డిని పలువురు వక్ఫ్‌బాధితులు, బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డిలుకలిసి వినతిపత్రాన్ని అందజేశారు. శనివారం ముందుగా మల్కాజ్‌గిరి ఎంపిఈటల రాజేందర్‌నుకలిసి సమస్యనువివరించగా పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడుతానని ఆయన హామీనిచ్చినట్లు బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆతరువాత ఎంపి సూచనల మేరకు మేడ్చల్‌జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డిని ఛాంబర్ లో కలిసి వక్ఫ్‌బాధితులకు న్యాయంచేయాలని కోరటం జరిగిందన్నారు. అంజయ్య ఎన్‌క్లేవ్‌కాలనీకి సంబంధించిన సర్వేనెంబరు 52కిసంబంధించిన భూమి వక్ఫ్‌ఆస్తిగా పరిగణించే ఏ ఆధారంలేదని ఆయన అన్నారు. వక్ఫ్ బోర్డు2017లో జిల్లావ్యాప్తంగా తమభూములుగాపేర్కొంటూ కలెక్టర్‌కురాసిన లేఖలోనూ అంశాన్ని ఆధారాలతోసహా వివరించటంజరిగిందన్నారు.




## వైద్యం అందక బాలింత మృతి
### -ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులు ఆందోళన

**వికారాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** సరైన వైద్యం అందక బాలింత మృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఈసంఘ టనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలిలా ఉ న్నాయి. వికారాబాద్‌జిల్లా పూడూరు మండలకేంద్రానికి చెందిన రాజు, రమాదేవిల కూతురుదివ్య(22)ను కొన్ని సంవత్స రాల క్రితం రంగారెడ్డిజిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లిగ్రామానికి చెందిన రవీందర్‌కు ఇచ్చి వివాహం జరిపించారు. వారికి తొలిసంతానంగా మగపిల్లాడు పుట్టా డు. కొంతకాలం గడిచాక దివ్య మళ్లీ గర్భందాల్చింది. పురుడుపోసుకునేందుకు దివ్య తల్లిగ్రామమైన పూడూరు కు వచ్చింది. ఈనెల 21న దివ్యకు పురిటినొప్పులురావడం తో వికారాబాద్ జిల్లాకేంద్రంలోని ఓప్రైవేటు ఆసుపత్రికి కుటుంబసభ్యులు తీసుకువచ్చారు. వైద్యులు దివ్యను పరీ క్షించి బిపి, షుగర్‌వంటిసమస్యలు ఉన్నాయని, సిజేరియన్ చేయడం ఇబ్బందిగా ఉంటుందని, సిజేరియన్ సమయం లో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతాయని సదరు కుటుంబ సభ్యులకుతెలియజేశారు. అయినప్పటికీ కుటుంబసభ్యు లు ఏదైనాసరే దివ్యకు సిజేరియన్‌చేసి కాపాడాలంటూ ఆసుపత్రివైద్యుల ను ప్రాధేయపడ్డారు. దీంతో వైద్యులు దివ్యకుసిజేరియన్‌చేశారు. దివ్యకు పండంటిపాపపుట్టింది. మరుసటిరోజు దివ్యకు రక్తకణాలుపడిపోవడంతో హైదరా బాద్ నగరంలోని ఓప్రైవేట్ ఆసుపత్రికి ఇక్కడి వైద్యులు సిఫార్సు చేశారు. దీంతో దివ్యనుతీసుకొని హైదరాబాద్ లోనిఆసుపత్రికి కుటుంబసభ్యులుతీసుకువెళ్లారు. అక్కడ దివ్య ఆరోగ్యపరిస్థితి కుదురుకున్నాక ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఈనెల28న పూడూరుకువచ్చారు. అయితే 28వరోజురాత్రి సమయంలో దివ్య చాతిలోనొప్పి అంటూ బాధపడింది. కుటుంబసభ్యులువెంటనే వికారాబాద్‌లో మొదటచూపించిన ప్రైవేట్‌ఆసుపత్రికి దివ్య నుఅంబులెన్స్ లో తీసుకొనివచ్చారు. ఇక్కడివైద్యులు దివ్యకుగుండెపోటు వచ్చి ఉంటుందని భావించి, మరోస్థానిక ప్రైవేటు ఆసు పత్రికి ఈసిజిపరీక్షనిమిత్తం వెళ్ళమనిచెప్పారు. వైద్యుల సూచనమేరకు ఆసుపత్రికివెళ్లడంతో దివ్య అప్పటికే మర ణించిందని వైద్యులుతెలిపారు. దీంతో ఆసుపత్రివైద్యుల నిర్లక్ష్యంవల్లనే దివ్యమృతిచెందిందని కుటుంబసభ్యులు ఆసుపత్రి ముందు దివ్య మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న స్థానికపోలీసులు ఆసుపత్రివద్దకు చేరుకొని మృతురాలి కుటుంబసభ్యుల ను సముదాయించారు. పోలీసులు ఆసుపత్రివైద్యులతోమాట్లా డి, దివ్యమృతికిగల కారణాల ు తెలుసుకున్నారు. దివ్య చికిత్స విషయంలో తమది ఎలాంటితప్పులేదని, సిజేరి యన్ తర్వాత దాదాపు వారంరోజులు గడిచాయని, ఆమె ఆరోగ్యపరిస్థితి బాగాలేనందున గుండెపోటువచ్చి ఉంటుం దని, పోస్టుమార్టం నిర్వహించి తమతప్పు ఉంటే తమపై ఎలాంటికేసులుపెట్టినా తాముసిద్ధమని వైద్యులు తేల్చి







## పేదప్రజల ఆశయాలపై ఆవిర్భవించిన టిడిపి

**కొత్తూర్, మార్చి 29, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ 43వసంతాల ఆవిర్భావ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తూర్ మున్సిపాలిటీ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల తెలుగుతమ్ముళ్ల పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆనాడు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు గొప్ప ఆశయంతో పేదలకు మేలు జరగాలని పార్టీని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన అనంతరం బడుగు, బలహీనవర్గాలకు, కర్షకులకు, శ్రామికులకు అందరికీ న్యాయం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడ్డ తర్వాతనే ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, పరిపాలన సౌలభ్యం కోసం మండల వ్యవస్థ తీసుకొచ్చి పాలనను సులభతరం చేశారని వివరించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు గురుకుంట గణేష్‌గౌడ్, మండల టిఎన్జియుసి నాయకులు కమ్మరి యాదగిరిచారి, మండలపార్టీ ప్రధానకార్యదర్శి వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బిసి హాస్టల్ పరిశీలించిన కమిషన్ బృందం

**ఆమనగల్లు, మార్చి 29, ప్రభాతవార్త:**

వీరభద్ర కులస్థులుగా పూర్వచరిత్ర కలిగి ఉన్న మాకు వాడకభాషలో వీరముష్టికులంగా పిలువబడుతుందని, తిరిగి వీరముష్టి కులస్థులను వీరభద్ర వీరముష్టిగా అభివర్ణించేలా గుర్తింపు ఇవ్వాలని ఆవర్గప్రజలు రాష్ట్ర బిసి కమిషన్‌కు విన్నవించారు. ఆర్థిక బలహీనులతో వీరముష్టి వర్గ ప్రజలు అనేక ఒడిదుడుకులకు గురౌతున్నామని, ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించి వీరముష్టి ప్రజలను ఆదుకోవాలని వారు విన్నవించారు. నేటికీ అత్యధికులకు ఇళ్లులేక తాత్కాలిక గుడారాలనే నివాసాలుగా చేసుకుని అరకొరపనులపై ఆధారపడి దుర్భర జీవితాలను గడుపుతున్నట్లు వారు కమిషన్‌కు వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీనివాసకాలనీ బుడగజంగాల కాలనీలో శనివారం రాష్ట్ర బిసి కమిషన్ బృందం పర్యటించింది. కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు సురేందర్, జయప్రకాష్, బాలలక్ష్మిలతో కూడిన బృందం వీరముష్టికులానికి చెందిన ప్రజలను కలుసుకుని వారి జీవనస్థితిగతులపై అధ్యయనం చేశారు. బిసి కమిషన్ ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్, ఆర్డీఓ, తహసీల్దార్ సిహెచ్ లలిత, సిఐ ప్రమోద్‌కుమార్ హాజరైనారు.


















## హరితసేనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**కీసర, మార్చి29, ప్రభాతవార్త:** హరితసేనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రీన్ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘవేందర్యాదవ్ అన్నారు. మాజీ రాజ్యసభసభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ఛాలెంజ్ హరితసేనలో భాగంగా శనివారందమ్మాయిగూడ మున్సి పాలిటీ పరిధిలోని కీసర గ్రామంలో విఆర్ సెరినిటీ పాఠశాలలో మహిళా విభాగం అధ్యక్షురాలు నాయకపు మాధురి ఆద్వర్యంలో విద్యార్థులతో కలిసి వేప, మామిడి, చింత మొక్కలు నాటి విద్యా ర్థులకుఉగాదిశుభాకాంక్షలు తెలియ జేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలను నాటడంచాలా ఆనందంగా ఉందన్నారు. ఉగాది నూతన సంవత్సరం మొదలు అవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ప్రకృతి విలయాలనుండి తప్పించుకోవాలంటే తప్పకుండా ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని మొదలు పెట్టి అందరినిభాగస్వామ్యం చేస్తున్న సంతోష్ కుమార్కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పిన్నింటి రాజిరెడ్డి, హరితసేన సభ్యులు అమృత్లాల్ చౌహన్, గర్రపల్లి సతీష్, జగన్మోహన్, భోజనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా భూపతి రాములు పదవీ విరమణ సభ

**యాచారం మార్చి 30 ప్రభాతవార్త :** ఆర్టీసీలో ఉద్యోగం అంటే ఒక సమాజసేవ లాంటిదని పదవివిరమణపొందుతున్నభూపతి రాములు అన్నారు. యాచారం మండల పరిధిలో నంది వనపర్తి గ్రామానికి చెందిన భూపతి రాములు గత 37 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖలో చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు విధులు నిర్వహించారు.కి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి టెస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యావత్ రాజు నాయక్, మూడేడ్ల వెంకట్ రెడ్డి, బంధుమిత్రులు చెట్టిమల్ల శాంతయ్య, యాదయ్య, ప్రశాంత్, శ్రీకాంత్, నరేందర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## వ్యవసాయంతో పాటు ఇతర వ్యాపారాలపై దృష్టి సారించాలి

**పెద్దేముల్, మార్చి29, ప్రభాతవార్త:** వ్యవసాయంతో పాటు ఇతర వ్యాపారాలపై దృష్టి సారించినప్పుడే రైతులు అభివృద్ధి చెందెందుకు ఆస్కారం ఉంటుందనిపిఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్మండలం తట్టెపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహజనసభ సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, చెల్లించిన డబ్బులకు రషీదులు తప్పనిసరితీసుకోవాలని అన్నారు. రైతుల తరఫున పాలకవర్గ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేస్తామని అన్నారు.
















## దాహార్తిని తీర్చేందుకు నీటితొట్టెలు ఏర్పాటు చేయాలి

**ఘట్కేసర్రూరల్, మార్చి 29, ప్రభాత వార్త:** వేసవిలో పక్షుల దాహార్తిని తీర్చేందుకు ఇంటి పై కప్పులపై నీటితొట్టిలు ఏర్పాటు చేయాలని పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ యాదాద్రీపార్కులోపక్షులదాహార్తిని తీర్చేందుకు నీటితొట్టిలను, బియ్యం గింజలను వేసే పాత్రలను మాజీ మున్సిపల్ చైర్మన్ శనివారం ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలకు పక్షులు వేసవి తాపాన్ని తట్టుకోవడానికి మట్టితో చేసిన నీటి పాత్రలు, బియ్యం గింజలను వేసేందుకు మట్టిపాత్రలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పక్షుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్ వెంబడి బీఆర్ఎస్ నాయకులు జితేందర్ నాయక్ తదితరులున్నారు.

## చట్టాలపై మహిళలను చైతన్యపరచండి

**కొందుర్గు, ప్రభాతవార్త, మార్చి 29 :** భారతీయచట్టాలగూర్చిమహిళలను చైతన్య పర్చాలని స్థానిక ఎస్ఐ రవీంద్ర నాయక్ అన్నారు. శనివారంమండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీవోలకు, గ్రామసంఘంనాయకులకు ఏర్పాటుచేసినశిక్షణశిబిరానికిఎస్ఐ రవీంద్ర నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐమాట్లాడుతూ పీఐటీపీ 1956, పసుకో 2012, బియేన్స్ చట్టాల గూర్చి వివరించారు. ఏపీఎం జయమాలిని, షీటీమ్అధికారినిరాజేశ్వరి, మండల సమాఖ్య ఉపాధ్యక్షురాలు సత్యమ్మ, ప్రధాన కార్యదర్శి వీరమణి పాల్గొన్నారు.












